కర్నూలు । నంద్యాల
వార్త
3 ఆగస్టు . 2023 గురువారం పేజీలు 4

# బడుగు,బలహీన వర్గాలు,వాల్మీకులు చైతన్యం కావాలి



**పత్తికొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బీసీలను గుర్తించేది ఒక తెలుగుదేశం పార్టీ నేనని బడుగు,బలహీన వర్గాలకు,వాల్మీకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు,తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కె.ఇ.శ్యాంబాబులు అన్నారు. బుధవారం పత్తికొండ పట్టణంలో గోపాలప్లాజ్ నందు వాల్మీకి సామాజిక వర్గానికి చెందినటువంటి బి.టి.నాయుడికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండే వాల్మీకులు, బడుగు, బలహీన వర్గాల వారని వారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాం లోనే వాల్మీకులకు న్యాయం జరిగిందని వారన్నారు. టీడీపీ హయాంలోనే వాల్మీకులకు న్యాయం జరిగిందన్నారు. బోయలను, వాల్మీకులను మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు జిల్లాలల్లోని వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో కలుపుతామని అసెంబ్లీలో తూతూ మంత్రంగా తీర్మానం చేశారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చామని పాలాభిషేకాలు చేయించుకుని పేపర్లలో ఫోజులు ఇస్తున్నరన్నారు. బోయలకు, వాల్మీకుల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చేది ఒక తెలుగుదేశం పార్టీనేనని గుర్తించాలని వారు పేర్కొన్నారు. 2004, 2009, 2014లో వాల్మీకులను గుర్తించి చంద్రబాబు నాయుడు సీట్లు కేటాయించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు జిల్లాల్లోని వాల్మీకులను కించపరి చారని అవమానపరిచారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వాల్మీకుల సత్తా ఏమిటో చూపిస్తారని వారు అన్నారు. బడుగు,బలహీన వర్గాలు ఎదుగుదల తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరుగుతుందని వారన్నారు. వాల్మీకి రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం పెడితే పత్తికొండ ఎమ్మెల్యే వాల్మీకులను అవమానపరిచేలాగా చప్పట్లు కొట్టిందన్నారు. తుగ్గలి మండలంలో వాల్మీకి విగ్రహాన్ని కూర్చొబెడితే కుట్రపన్ని వాల్మీకి విగ్రహాన్ని తొలగించిందన్నారు. వాల్మీకులను కించపరిస్తే ఏ నాయకుడికి భవిష్యత్తు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు రామనాయుడు, సుధాకర్, బీసీ సంఘం నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా.. అంగన్‌వాడీ భవనాలు..!

- స్వంత భవనాలు లేక అద్దెభవనాల్లో అసౌకర్యాల నడుమ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ...
- వెల్దుర్తి మండలంలో మొత్తం 63 అంగన్‌వాడీ కేంద్రాలు, వాటిలో స్వంత భవనాలు 21,అద్దె లేనివి 13,అద్దె భవనాలు 29..
- వెల్దుర్తిలో 12 అంగన్‌వాడీ కేంద్రాలు,వాటిలో 4 స్వంత భవనాలు, 8 అద్దె భవనాల్లో నిర్వహణ...

**వెల్దుర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, రామళ్లకోట గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తికాక, అసంపూర్తిగా నిలిచిపోయింది. దీనికి కారణం గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో వారు నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలో ఆపేశారు. తమకు బిల్లులు వస్తే నిర్మాణ పూర్తి చేస్తామంటున్నారని అధికారులు చెబుతున్నారు. అప్పటి దాకా ఆ భవనాలను ఐసిడిఎస్‌కు అప్పగించడం లేదు. మండలంలో మొత్తం 63 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో స్వంత భవనాలు 21, అద్దె లేనివి 13, అద్దె భవనాలు 29 ఉన్నట్లు సమాచారం. ఒక వెల్దుర్తి పట్టణంలోనే 12 అంగన్‌వాడీ కేంద్రాలు, వాటిలో 4 స్వంత భవనాలు, 8 అద్దె భవనాల్లో అసౌకర్యాల నడుమ నిర్వహణ కొనసాగుతుంది. ఈ విషయంపై సిడిపిఓ ల్యాక్‌ను వివరణ కోరగా స్వంత భవనాలు లేని మాట



వాస్తవమే అన్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్నది, స్వంతభవనాలు కావాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపామన్నారు. నిధులు సైతం ఉన్నాయన్నారు. కొన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ స్థలాలు లేవంటున్నారన్నారు. మండల రెవెన్యూ అధికారులు తమకు స్థలాలు లేని చోట్ల స్థలం చూపిస్తే అంగన్‌వాడీకేంద్రాల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు అవుతాయన్నారు. త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.

# కలవరపెడుతున్న కండ్లకలక..!



"సరేంద్రియానాం నయనం ప్రధానం.. మనిషికి శరీరంలో కండ్లు కూడా చాలా ముఖ్యమైనవి.. కండ్లు బాగుంటేనే ప్రపంచాన్ని చూడగలుగుతాం.. లేకపోతే అంధకారమే.. జిల్లాలో గత పది రోజుల నుంచి వర్షాలు కురవడంతో వాతావరణంలో వచ్చిన మార్పులతో కండ్లకలక వ్యాధి విస్తరిస్తున్నది".. అనూహ్యమైన ఎండల తరువాత భారీ వర్షాలు కురుస్తున్నాయి.. మరోవైపు పలుచోట్ల వరద ముంచెత్తుతోంది.. వాతావరణ మార్పుల నేపథ్యంలో పలు వ్యాధులు ముసురుకుంటున్నాయి.. ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా కండ్లకలక అతి భయంకరంగా విస్తరించింది... జిల్లాలో పిల్లలు ఎక్కువగా ఈ వ్యాధి భారిన పడుతున్నారు.. ఏ పాఠశాలలో చూసినా ఈ వ్యాధిగ్రస్తులే కనిపిస్తున్నారు.. అలాగే ఇళ్లల్లోనూ కండ్లకలకతో పలువురు బాధపడుతున్నారు.. ఇది ప్రమాదకర వ్యాధి కాక పోయినా సోకిన వ్యక్తులు వ్యాధి లక్షణాలతో ఇబ్బందులు పడకతప్పడం లేదు.. తెలిసో తెలియకో కళ్లకలక సోకిన ఉద్యోగులు, విద్యార్థులు వ్యాధి వ్యాప్తికి కారణమవుతున్నారు.. ఇది కంజంక్టివాను ఇన్ఫ్‌క్షన్‌కు గురిచేస్తుంది కనుక కళ్లకలకన కంజంక్టివైటిస్ అని అంటారు. దీనినే పింక్ ఐ అని ఐ ఫ్లూ అని కూడా పిలుస్తారు..

: విస్తారంగా కండ్ల కలకలు..
: వాతావరణ మార్పులే కారణమంటున్న వైద్యులు..
: ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి..
: జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యనిపుణులు..



**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త**

**కండ్లకలకకు కారణమేమిటి.. ఎలా వ్యాప్తి చెందుతుంది:** కండ్లకలక వ్యాధి బ్యాక్టీరియా, వైరస్, ఎలర్జీ కారణాల వల్ల రావచ్చును.. అయితే ఇప్పుడు వ్యాపిస్తున్న కళ్లకలకకు వైరస్‌యే కారణం.. ఈ వైరస్‌ను వైద్య శాస్త్రం పరిభాషలో అడినోవైరస్‌గా పేర్కొనడం జరుగుతుంది.. ఈ వైరస్‌లు అతి సులభంగా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతాయి.. తొలిదశలో కేవలం కంజెక్టివాకే మాత్రమే సోకుతాయి.. కంటిలో నల్లగుడ్డు అంటే కార్నియా చుట్టూ, కంటిరెప్పల లోపల భాగంలో ఉండే భాగాన్ని లేదా పొరని కంజెక్టివా అంటారు.. ఈ కంజెక్టివా ఇన్ఫ్‌క్షన్‌కు గురి కావడాన్నే కంజెక్టీవైటిస్ లేదా కండ్ల కలక అంటాం..

**చిన్నదైనా..పెద్ద సమస్య:** పైకి ఇది చాలా చిన్న సమస్యగానే కనిపిస్తోంది.. కానీ సమయంలో బాధ వర్ణానాతీతం.. రాత్రిపూట కళ్లనిండా పుసులు కడుతుంది.. అలాగే కంటి గుడ్డు చుట్టూ పొరలేర్పడతాయి.. ముఖ్యంగా దుమ్ము, ధూళీ, వేడి, చలి, నీళ్ల ప్రభావంతోనే ఈ వ్యాధి కలుగుతుంది.. ఇరి కనీసం మూడు రోజుల నుంచి గరిష్టంగా వారం రోజుల పాటు ఇబ్బంది పెడుతుంది.. ఆ తరువాత దానంతటదే తగ్గిపోతుంది.. పుట్టిన పిల్లల నుంచి కూడా ఈ కండ్లకలక సోకుతుంది.. ఆ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోని పక్షంలో తెల్లని పొర నుంచి కంటిగుడ్డ కార్నియాకు కూడా విస్తరించే ప్రమాదముంది.. అదే జరిగితే చూపు మందగిస్తుంది.. కార్నియాకు ఇన్ఫ్‌క్షన్ సోకి అల్సర్ వచ్చే ప్రమాదముంటుందని వైద్యులు సూచిస్తున్నారు.. అలాగే కంటిగుడ్డుపై రంధ్రాలు పడే ప్రమాదముంటుందని, అలాంటి సమయంలో కంటిచూపు పోయే అవకాశముంటుందని తెలియజేస్తున్నారు..

**లక్షణాలు ఎలా ఉంటాయి:** ముందుగా కళ్లలో మండుతున్నట్లు, కంటిలో నలకలు పడినట్టు, కంటిలో గుచ్చుకున్నట్లు అనిపిస్తుంది.. తరువాత కళ్లు ఎర్రబడుతాయి.. కళ్లలో దురద మొదలవుతుంది.. కంటిలో పుసులు కడుతాయి.. ఉదయాన్నే నిద్ర లేచే సమయానికి అప్పటికే కంటి రెప్పలు రెండు అంటుకుపోయి ఉంటాయి.. కళ్లు తెరవడం కూడా కష్టంగా ఉంటుంది.. సూర్యరశ్మిని వెలుతురు చూడడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది..

**కళ్లకలక సోకిన వారు చేయకూడని పనులు:** కళ్లకలక సోకిన తరువాత కళ్లను నలపకూడదు.. చేతితో తాకకూడదు.. కళ్లకలక సోకినవారు వాడిన వస్తువులు టవల్స్, బట్టలు, ...వి..

• వివరాలు 2లో

# ట్రాఫిక్ నిబంధనలు.. అతిక్రమిస్తే చర్యలు..!

- జూలై 1 నుండి 31 వరకు స్పెషల్ డ్రైవ్

2లో



**నంద్యాల క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదానికి గురికావద్దని వాహనాలు నడిపేటప్పుడు కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల సూచనలు పాటిస్తు గమ్యస్థానం చేరాలన్నారు. జూలై 1 నుండి 31 వరకు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మరికొన్ని వివరాలు ఆయన వెల్లడించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు. సదరువాహనం ఏదైనా ప్రమాదం, మరణానికి కారణమైతే వాహనంఇచ్చిన యజమానికి, తల్లిదండ్రులకు, గార్డియన్లకు ఐపిసి కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో లైసెన్స్‌లేనివారిపై 830 హెల్మెంట్ లేనివారికి 2271 కేసులు, మైనర్లకు 69 కేసులు, వన్‌వే రాంగ్‌రూట్‌లో వెళ్లినవారిపై 12 కేసులు, వాహనాలు నడుపుతూ మొబైల్ మాట్లాడిన వారిపై 560 కేసుల, జంపింగ్ సిగ్నల్ కేసులు, ఎలాంటి రికార్డుపత్రాలు లేకుండా నడిపిన వాహనాలపై 1309 కేసులు, 158 సిల్ట్‌బెల్టు ధరించనివారికి, అతివేగంగా నడిపినవారికి 85 కేసులు, ఓవర్‌లోడ్‌లో నడిపినవాహనాలు 44, త్రిబుల్‌రైడింగ్ 1774, రాంగ్‌పార్కింగ్ 2965, త్రీవిలర్ వాహనాలపై 1516, డ్రంకంఅండ్‌డ్రైవ్ 4 కేసులను నమోదు చేయడంతో పాటు రూ.4,86,814లు ఈ చలానాలు పెండింగ్‌లోఉన్నాయని గత నెలలో 1011 ఈ చలానాలకు గాను రూ.2,66,885లే రికవరీ చేసినట్లు తెలిపారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే 100కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు ఒకసారి జైలుకే వెళ్లితో ఉద్యోగ అవకాశాలు ఉండవని తెలిపారు.

**శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే జైలుకేః** జిల్లాలో శాంతిభద్రతలకు ఏవరైనా అటంకం కలిగిస్తే జైలుకు తప్పదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. ప్రశాంతవాతావరణం ఉన్న నంద్యాల

# వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి నిల్.. అరాచకాలు ఫుల్..!

- మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు, ఆగస్టు 02 ప్రభాతవార్తః** వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి నిల్..అరాచకాలు ఫుల్ అంటూ మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి కాదా.? అని మండి పడ్డారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ మిగిలిన పనులను కేవలం ఆరు నెలలో పూర్తి చేస్తామని చెప్పి నాలుగునర సంవత్సరాలు కావస్తున్నా పూర్తి కావడం లేదన్నారు. టిడిపి హయంలో 14వ ఆర్థిక సంఘంలో జీవో 229 ద్వారా మంజూరు చేసిన సుమారు 27కోట్ల రూపాయల నిధులు ఎక్కడ అని ప్రశ్నించారు. కరువు ప్రాంతాన్ని మరో కోనసీమ మాదిరి తయారు చేయాలనే ఉద్దేశంతో సుమారు 1980 కోట్ల రూపాయలతో మంజరు చేసిన ఆర్డిఎస్ ప్రాజెక్టు పనులు ఎక్కడ అని ప్రశ్నించారు. లక్షల మంది చేనేతలు రాష్ట్రంలో ఉంటే 1వ విడత 1900 మందికి, 2వ విడుత 1580, 3వ విడుత 1380 మందికి మాత్రమే వర్తింపజేయడం ఎంటి అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలకు ఉపాధి కోసం టెక్స్‌టైల్ పార్కు కోసం 96 ఎకరాలు కేటాయిస్తే ఆ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం ఎంటి అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగునర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి, వారి మంత్రులు, ఎమ్మెల్యేలు మాట తప్పడం, మడమ తిప్పడం తప్ప చేసిన అభివృద్ధి శూన్యం అని ఎద్దేవ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగమేశ్వరం గర్భాలయ శిఖరం తాకిన కృష్ణాజలాలు

**కొత్తపల్లి, ఆగస్టు2, ప్రభాతవార్త ;** సప్తనదుల సంగమేశ్వరం గర్భాలయంశిఖరం వరకు బుధవారం కృష్ణాజలాలు చేరాయి. ఎగువ నుండి శ్రీశైల జలాశాయనికి వరదపోటెత్తడంతో శ్రీశైల జలాశాయ నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 854 అడుగులకు చేరడంతో సంగమేశ్వరం గర్భాలయంశిఖరం వరకు కృష్ణాజలాలు చేరాయి. రోజుకు మూడు అడుగులమేర నీరు పెరుగుతున్నాయి. శ్రీశైల జలాశాయ నీటిమట్టం 865 అడుగులకు చేరితే ఆలయం పూర్తిగా జలాదివాసం అవుతుంది. ఇలాగే వరద కొనసాగుతే మూడు లేదా నాలుగు రోజుల్లో పూర్తిగా జలాధీవాసమయ్యే అవకాశం ఉంది. గర్భాలయశిఖరం కృష్ణానది నీటిలో తెలియాడుతున్నట్లు కనువిందు చేస్తుంది.



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

- అంగన్‌వాడీలకు పెద్దపీఠ వేసిన ముఖ్యమంత్రి జగన్ : మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు/హొళగుంద, ఆగస్టు 2, ప్రభాతవార్త** పౌష్టికాహారంతోనే గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండల పరిధిలోని నెరణికి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ సచివాలయంలో సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలు,సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకున్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు పెద్దపీఠ వేశారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు మార్చి మహార్థశ కల్పించారన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు వస్తున్న బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలిస్తుందనా న్నరు. దీంతో ప్రభుత్వ ఆశయం నెరవేరిందన్నారు. పేదరికంతో గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నారన్నారు. వారికి పుట్టిన బిడ్డలు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. దీనిని గుర్తించిన ప్రభుత్వం తల్లి,బిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని నిర్ణయించిందన్నారు. సిఎం జగన్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చారన్నారు. గర్భిణులకు గతంలో ఇచ్చే బాళ్లు,పాలు,గుడ్లకు అదనంగా మరో 6రకాల పోషక పదార్థాలు అందించడంతో వారిలో రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తారన్నారు. బాలింతలు,గర్భిణులకు ఐసిడిఎస్ ఆద్వర్యంలో ప్రభుత్వం సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. కిలో రాగిపిండి, కిలో అటుకులు,250వేరుశనగ చక్కీ,కిలో జొన్నపిండి,250గ్రాముల బెల్లం, 250గ్రా వెండి ఖర్జూరం,3కిలోల రైస్, అరకిలో నూనె,అరకిలో పప్పు,5లీటర్ల పాలు,25గుడ్లతో కూడిన కిట్లను అందచేస్తుందన్నారు. వీటన్నింటిని లబ్దిదారులకు డ్రైరేషన్‌గా ప్రతి నెలా సరఫరా చేస్తున్నారన్నారు. పిల్లల ఆరోగ్యం కోసం 7నెలల నుండి మూడేళ్ల వయసు గల పిల్లలకు నెలకు రెండున్నర కిలోల బాలామృతం,2.5 లీటర్ల పాలు,25గుడ్లను అందిస్తుందని, 3-6ఏళ్ల పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల్లో వంట చేసి పిల్లలకు అందిస్తున్నారని చిన్నపిల్లలకు సోమ,గురువారాల్లో పౌష్టికాహారం, కూరగాయల కూర,సాంబారు, కోడిగుడ్ల కూర, పాలు,మంగళ,శుక్రవారాల్లో పౌష్టికాహారం పప్పు, తోటకూర, కోడిగుడ్డు,100ఎంఎల్ పాలు, బుధ, శనివారాల్లో వెజిటేబుల్ రైస్, పులిహోరా, గోంగూర కూర,గుడ్లు,పాలతో కూడిన మెనూను అమలు చేస్తున్నామన్నారు. అలాగే గ్రామంలో ఉన్న గర్భవతులకు మంత్రి జయరాం,సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, సర్పంచ్ వన్నమ్మ,ఆలూరు సిడిపిఓ లలిత,సూపర్‌వైజర్ షీబారాణిల చేతుల మీదుగా వైఎస్సార్ కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్ నాయుడు, వైకాపా నాయకులు వీరనాగప్ప,సోమప్ప, తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఎంపిడిఓ రాధ,అంగన్‌వాడి కార్యకర్తలు లక్ష్మీ,రజినీ,పంచాయతీ కార్యదర్శి షఫీ తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు,బాలింతల ఆరోగ్యం కోసమే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం

బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఆగస్టు2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం మండల పరిషత్ కార్యాలయంలోని పొదుపు భవనంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ద్వారా బాలింతలకు,గర్భవతుల ఇంటింటి పంపిణీ కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు బుధవారం ప్రారంభించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను లబ్దిదారులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో పరిపాలన విధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ పథకం తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆయా పరిధిలో ఉంటున్న బాలింతలు, గర్భిణీలకు 15 రోజులకొకసారి 25గుడ్లు, 5లీటర్ల పాలు,3 కేజిల రైస్,3కేజిల కందిపప్పు,1/2లీ.నూనెలతోపాటు జొన్నపిండి,రాగిపిండి లాంటి పౌష్ఠికాహారం ఇంటింటికి వెళ్లి అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. చాలా మంది పుట్టే పిల్లలు రక్తహీనతతో బాధపడుతుంటారని ఇలా కాకుండా అందరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా పౌష్ఠికాహారం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరుకున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించడం జరుగుతుందని అందుకు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థలో ఉన్న వాటిని గుర్తించి వాటి జాబితాను తనకు తయారు చేసి ఇవ్వాలని స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశించారు. బనగానపల్లె ఎంపిపి మానసవీణ, ఎంపిడివో శివరామయ్య,సీఐ తిమ్మారెడ్డి,ఎస్ఐ రామిరెడ్డి,ఐసీడీఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వినోదాన్ని ఇచ్చే.. ఎగ్జిబిషన్‌ను వ్యాపారం చేయొద్దు

- ఎగ్జిబిషన్‌సొసైటి అధ్యక్షుడు టిజి భరత్



**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 2, ప్రభాతవార్తః** తమ ఎగ్జిబిషన్ సొసైటి ద్వారా ప్రజలకు తక్కువ ధరకు వినోధాన్ని అందిస్తామని ఎగ్జిబిషన్ సొసైటి అధ్యక్షుడు టిజి భరత్ అన్నారు. నగరంలో మౌర్యాఇన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటి కిడ్స్ వరల్డ్ ద్వారా గత 40 సంవత్సరాలుగా ప్రజలకు వినోదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈసంవత్సరం కొత్తగా వేలం పాట ద్వారా ఎగ్జిబిషన్ నిర్వహించాలంటూ రాజకీయాలు చేయడం వల్లనే వేసవిలో ప్రజలకు ఎగ్జిబిషన్ అందుబాటులో లేకుండా పోయిందన్నారు. తామునిర్వహించే ఎగ్జిబిషన్‌కు మొదట్లో రూ.5 ఆ తరువాత రూ.10, తరువాత రూ.20 ఎంట్రి ఫీజు పెట్టామన్నారు. అయితే ఇప్పుడు నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌కు ఒకరేటు అంటూ లేదని నేడు రూ.60 నుండి రూ.100 వరకు ఎంట్రీఫీజు వసులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేలం పాట పెట్టకుండా తక్కువ ధరకు ప్రజలకు వినోధాన్ని అందిస్తున్న తమ సొసైటిద్వారా నిర్వహించుకునేలా గతంలో అధికారులు ఇచ్చిన అదేశాలను యదావిధిగా అమలు చేసి తమకు ఎగ్జిబిషన్ నిర్వహించుకునే అవకాశం కల్పించాలని తాను అధికారులను కోరుతున్నట్లు భరత్ తెలిపారు. ఎగ్జిబిషన్ విషయంలో అసలు ఏం జరుగుతుందన్న విషయాలు ప్రజలకు తెలియాలన్న ఉద్దేశ్యంతో ఈ వివరాలు వెల్లడిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆరాధనోత్సవాలలో భక్తులకు ఎటువంటి లోటు రాకూడదు

- శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు

**మంత్రాలయం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎటువంటి లోటు రాకుండా చూడాలని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు అధికారులను ఆదేశించారు. బుధవారం శ్రీమఠంలో శ్రీ రాఘవేంద్రస్వామి వివిధ శాఖల మఠాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ భక్తులకు ఏఏ రకాల సౌకర్యాలు కల్పించాలి, భక్తుల సౌకర్యాలకు ఎంత వరకు ఖర్చు అవుతుంది, ఎక్కడెక్కడ అనవసర ఖర్చులు వస్తాయి, వాటిని ఏ విధంగా కంట్రోల్ చేయాలి తదితర అంశాలపై కూలంకశంగా చర్చించారు. కాబట్టి అధికారులందరూ తమతమ విధులను నిర్వర్తించి ఆరాధనోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి పాల్గొన్నారు.



# దూర విద్యా విధానాన్ని సద్వినియోగం చేసుకోండి

- జేసీ నారపురెడ్డి మౌర్య



**కర్నూలు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** బడి మానేసి బడి బయట ఉన్న పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు దూర విద్యా విధానాన్ని సద్వినియం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం(దూర విద్య విధానం) పదవ తరగతి మరియు ఇంటర్మీడియేట్ కు అడ్మిషన్స్ ప్రారంభం 2023-2024 కు సంబంధించి గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం(దూర విద్య విధానం) పదవ తరగతి మరియు ఇంటర్మీడియేట్ కు అడ్మిషన్స్ 2023-2024 కు సంబంధించి ప్రారంభమైనాయని బడి మధ్యలో మానేసిన వారికి పదవ తరగతిలో ఫెయిల్ అయిన వారికి, పదవ తరగతి లో విద్యను అభ్యసించే అవకాశం, పదవ తరగతి పూర్తి చేసి 15 సంవత్సరాలు నిండిన వారికి ఇంటర్మీడియట్ లో చేరే అవకాశం దూర విద్యా ద్వారా ప్రబుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఓపెన్ స్కూల్స్ ద్వారా పదవ తరగతిలో ఉత్తీర్ణులైన వారితోపాటు నియత (రెగ్యులర్) పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియట్ చదవలేకపోయిన వారికి ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారి కొరకు సార్వత్రిక విద్యా విధానములో ఇంటర్మీడియట్ కోర్స్ అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కోర్సును 2010-11లో ప్రారంభించిందన్నారు. ఇది రెగ్యులర్ ఇంటర్మీడియట్ తో కూడా సమానం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రంగారెడ్డి, ఎగ్జామినేషన్స్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ఆపదలో ఉన్న వారిని ఆదుకోండి

**- స్వర్గీయ నాగార్జునరెడ్డి ఛారిటబుల్‌ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు ముమ్మరం**

**- రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రజలు**





**బనగానపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకు రహదారిలో గల స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి ఘాట్ వద్ద స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి జయంతి సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కాటసాని అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన దాతలందరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన కుమారుడు కాటసాని ఓబుళరెడ్డిలు అభినందించడమే కాకుండా వారికి సర్టిఫికెట్లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలకు గురైనప్పుడు అత్యవసరంగా అవసరమైనది రక్తమని అలాంటి రక్తం అందుబాటులో ఉంటే ప్రమాదం జరిగిన వ్యక్తికి పునర్జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. తన పెద్ద కుమారుడు స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి 33వ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరానికి పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని వారు రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలతోపాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, నంద్యాల జిల్లా వైసీపీ ప్రచార అధ్యక్షులు పేరం సత్యనారాయణరెడ్డి, సంజామల మండల పరిషత్ ఉపాధ్యక్షులు డి.చిన్నబాబు, కోవెలకుంట్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బి.వి.నాగార్జునరెడ్డి, వైసీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, భానుముక్కల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్‌రెడ్డి, యాగంటిదేవస్థానం పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, కోవెలకుంట్ల వైసీపీ కన్వీనర్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎల్‌బి సుధాకర్‌రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, చిక్కేపల్లె ప్రసాదరెడ్డి, పులిప్రకాష్ రెడ్డి, బోయ నరసింహులు, సైకిల్‌షాపు మహబూబ్ వలి, కైప ప్రతాప్‌రెడ్డి, లింగాల పెద్ద శివారెడ్డి, గాలి హనుమంతరెడ్డి, నందివర్గం శేఖర్‌రెడ్డి, అల్లె సురేష రెడ్డి, శివరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, మెటికెల నారాయణ, రామతీర్థం సర్పంచ్ సురేష్, రామకృష్ణాపురం కొట్టె రవి, కుమ్మరి సురేష్, పసుపల సర్పంచ్ మోహన్, సత్యంరెడ్డి, నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు..అతిక్రమిస్తే చర్యలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లాలో ఏవరైనా అల్లర్లు సృష్టిస్తే శిక్షణ తప్పదని హెచ్చరించారు. ప్రజల శాంతికి అశాంతి కలిగించినా ఉపేక్షించేది లేదని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ సిఐ ప్రభాకర్‌రెడ్డి నిర్వహిస్తుండగా ఇద్దరు ముద్దాయిలు ఈలలు, కేకలు వేస్తు పాటలు పాడుతూ అసభ్యపదజాలంతో ప్రజలు అసహించుకునేలా వ్యవహారించారని ఈక్రమంలో ముద్దాయిలను అరెస్టుచేసి కోర్టుకు పంపగా నంద్యాల సెకెండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ రాంభూపాల్‌రెడ్డి, ఒకరు పి కిరణ్ దేవనగర్ 30 రోజులు, పఠాన్ ఖ్లిలియాస్ పఠాన్‌పేట నంద్యాలకు చెందిన మరోకరు 15 రోజులు శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఏవరైనా మహిళలను కించపరిరిచినా వారి గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించినా శాంతిభద్రతల విషయంలో అటంకం కలిగించినా శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## కలవరపెడుతున్న కండ్లకలక..

**(మొదటి పేజీ తరువాయి ) :** మరొకరు వాడకూడదు.. ముఖ్యంగా ఇతరులకు దూరంగా ఉండాలి.. కుటుంబంలో ఒకరికి సోకితే అందరికి వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.. ఉద్యోగస్తులు కార్యాలయాలకు వెళ్లకుండా ఉండటం మంచిది.. పిల్లలు, విద్యార్థులు పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లకుండా ఉండడమే చాలా మంచిది.. ఫంక్షలకు, వ్యాపార కూడళ్లకు, మాల్స్, సినిమా థియోటర్స్‌కు వంటి జన సమర్థంగా ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లకుండ ఉండాలి.. ఇంతకు ముందే చెప్పినట్లుగా కళ్లకలక అతి సులభంగా అంటుకునే అంటువ్యాధి..నిజానికి కళ్లకలక ఒక సెల్ఫ్ లిమిటింగ్ వ్యాధి.. వారం నుంచి పది రోజులలో దానంతట అదే తగ్గిపోతుంది.. ప్రత్యేక యాంటీ వైరల్ మందులు ఏమి అవసరం లేదు.. మంచినీటితో కళ్లను శుభ్రంగా కడుతూ ఉండాలి.. పరిశుభ్రమైన మెత్తని గుడ్డతో సున్నితంగా తుడుచుకోవాలి.. వైద్యుల సలహాలతో మందులు వాడాలి..

**కళ్లజోడు తప్పనిసరి:** కళ్లకలక అనే వ్యాధి ప్రస్తుతం జిల్లాలో విస్తృతంగా ఉంది.. ఈ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలి.. వీలైనంత వరకు కళ్లకు కళ్లజోడు ధరించాలి.. ఒక కంటి నుంచి మరో కంటికి ఈ వైరస్ సునాయాసంగా ప్రయాణం చేస్తుంఇ.. దీని నిరోధానికి వ్యక్తుల మధ్య దూరాన్ని పాటించాలి.. అలాగే వీలైనంత వరకు చేతులు శుభ్రపరుచుకోవాలి.. ఇప్పుడు జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ వ్యాధి నివారణకు వినియోగించే ఐ డ్రాప్స్ అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారులు తెలుపుతున్నారు.. అయితే గ్రామాల్లో మాత్రం ఐ డ్రాప్స్‌ను మందుల అంగట్లో కొనుగోలు చేయాలంటూ సూచిస్తున్నారు..

## ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**పెద్దకడబూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు జరుగకుండా పగడ్బందీగా చేయించాలని ఉపాధి పనులపై నిర్లక్ష్యం చేసినా, అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఎంపిపి శ్రీవిద్య హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఉపాధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఉపాధి పనుల వివరాలు, కూలీల వేతనాలు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల పనితీరు అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కూలీల సంఖ్య తగ్గకుండా చూడడం, కొత్తపనులకు ప్రతిపాదనలు చేపట్టాలని పనులపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వీలైనంత వరకు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులను చేయించాలన్నారు. గ్రామాల్లో నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏపిడి లోకేశ్, వైసిపి మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి, ఏపిఓ రామన్న ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు02, ప్రభాతవార్త : లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభ్‌ద్రమూర్తి అని పేరు కూడా ఉంది. కాగా ప్రతి బుదువారం ప్రదోష కాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది. వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## వైసిపి మండల అధ్యక్షుల రేసులో పల్లవి నరేష్



**పెద్దకడబూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తుండడంతో పెద్దకడబూరు మండలంలో వైసిపిని మరింత బలోపేతం చేసే ందుకు పార్టీకి సంబంధించిన అన్ని విభాగాల పదవులను వైసిపి అధిష్టానం వీలైనంత తొందరలో భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది, మండల పరిధిలోని నౌలేకల్ గ్రామానికి చెందిన పల్లవి నరేష్ కుటుంబానికి రాజకీయ పరంగా మంచిపేరు ఉంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కూడా పల్లవి నరేష్ భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆమె సేవలు పార్టీకి వినియోగించుకోవాలని భావిస్తున్నారు. ఆమెను వైసిపి మండల అధ్యక్షులుగా ఎన్నుకునేందుకు మండల వైసిపి నేతలు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డిలు గ్రామస్థాయి నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మహిళా అధ్యక్షురాలి పదవికి సర్పంచ్ పల్లవి నరేష్ అయితే అన్ని విధాలా బాగుంటుందని ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. ఈ విషయాన్ని నౌలేకల్ సర్పంచ్ దంపతులతో కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ పదవికి మండలంలో ఇద్దరి, ముగ్గురు పేర్లు పరిశీలించినా పల్లవి నరేష్ రేసులో ముందు వరుసలో ఉన్నట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఎంఎల్ఏ నుండి మండల నాయకులకు ఆదేశాలు అందిన వెంటనే వైసిపి మండల మహిళా మండలి అధ్యక్షులుగా పగ్గాలు అప్పజెప్పే అవకాశం ఉంది.

## టిడీపి యుద్ధబేరి విజయవంతం

**: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలు బ్రహ్మారథం**

**పగిడ్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త :** సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టిడీపి యుద్ధబేరి అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, జాతీయ టిడీపిఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మారథం పట్టారనీ, కార్యక్రమం విజయవంతం అయిందనీ లక్ష్మాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, నంద్యాల పార్లమెంటు తెలుగుయువత నాయకులు మద్దిలేటిగౌదు, మైనార్టీ నాయకులు సిఎం సమీన్ అన్నారు. బుధవారం సాయంత్రం వారు మాట్లాడుతూనంద్యాల పార్లమెంటు టీడీపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టీడీపి యుద్ధబేరి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొటూ ్కరుకు విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడు రోడ్‌షోకు, పటేల్‌సెంటర్‌లో నిర్వహించిన భారీబహిరంగ సభకు ఊహించనిరీతిలో ప్రజలు పార్టీలకు అతీతంగా రావడం జరిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తున్నంత సేపు పటేల్ సెంటర్ ప్రజల కేరింతలతో మారుమ్రోగిందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యమని భారీ బహిరంకుగ సభకు వచ్చిన జనం చూస్తే తెలిసి పోతుందన్నారు. రోడ్‌షో, బహిరంగ సభ అనంతరంముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం పరిశీలించి బానకచహెడ్‌రెగ్యూలేటర్‌ను సందర్శించి చంద్రబాబు నాయుడు వెళ్లారన్నారు. సాగునీటి ప్రాలకుజెక్టుల విధ్వసంపై టిడీపి యుద్ధబేరి కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన టిడిపి నాయకులుకు కార్యకర్తలకు అందరికీ మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, నంద్యాల పార్లమెంటు తెలుగు యువతనాయకులు మద్దిలేటి గౌడు, మైనార్టీ నాయకులు సిఎం షమీన్ తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ఆస్పరి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. బుధవారం ఆస్పరిలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల పనితీరును, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. వంటల నాణ్యతను రుచి చూసి స్టోర్ రూంలోని బియ్యం, కూరగాయలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు సులభమైన పద్దతిలో విద్యాభోదన అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకారమే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పుటకలమర్రి పంచాయతీలో ఉన్న మోడల్ స్కూల్‌లో పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, ఆస్పరి తహశీల్దార్ కుమారస్వామిలు మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి రుచి చూశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.

## కైప సబ్‌సెంటర్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**బనగానపల్లె, ఆగస్టు2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కైప సబ్‌సెంటర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో జగదీశ్వరరెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. టంగుటూరు వైద్యుడు శివశంకరుడు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలోనే డిప్యూటీ డీఎంహెచ్‌వో తనిఖీ జరిగింది. డిప్యూటీ డీఎంహెచ్‌వో జగదీశ్వరరెడ్డి సబ్‌సెంటర్‌కు వచ్చిన ప్రజలకు రక్తపోటు, మధుమేహం, ఇతర వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని పాలల్లో ఉన్నటువంటి పోషకాలను పిల్లలకు వాటి ఉపయోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ షర్మిల, ఏఎన్‌ఎం అబీదా, టీబీ అధికారి నరసింహా, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవుకు బలిజ సంఘం నూతన మండల ప్రెసిడెంట్‌గా కంపిలి నారాయణ

**అవుకు , ఆగస్టు2, ప్రభాతవార్త:** అవుకు బలిజ సంఘం కమిటీ ఆదేశాల మేరకు బలిజ సంఘం ప్రెసిడెంట్ కునుకుంట్ల రామన్న ఆధ్వర్యంలో అవుకు బలిజ సంఘం నూతన మండల ప్రెసిడెంట్‌గా కంపిలి నారాయణను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కంపిలి నారాయణ మాట్లాడుతూ మండల ప్రెసిడెంట్‌గా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పదవికి తగిన న్యాయం చేయడంలో ముందుండి కార్యక్రమాలల్లో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదే విధంగా అవుకు బలిజ సంఘం ప్రెసిడెంట్ కునుకుంట్ల రామన్న, వైస్ ప్రెసిడెంట్ నీరుకట్టు కిట్టన్న, సెక్రటరీ దంతెల రమణ, జాయింట్ సెక్రటరీ వేటూరి రమణ, ట్రెజరర్ జక్కా మధు, సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు బశెట్టి శ్రీరాములు, బారు శివన్న, మండల బలిజ సంఘం గౌరవాధ్యక్షులు మామిళ్ల సుబ్బన్న, వైస్ ప్రెసిడెంట్ జానపాటి మెడికల్ ప్రసాద్, కమ్మిశెట్టి రామాంజనేయులు, సెక్రటరీ వేణుగోపాల్, కాపు సంక్షేమ సేన ఉమ్మడి కర్నూలు జిల్లా సైనికదళం కన్వీనర్ గాజుల కృష్ణకుమార్, పోతుల మురళీ, మండల మాజీ ప్రెసిడెంట్ మిద్దె ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మరియు బలిజ బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసుల జీతాలపై వైసిపి ప్రభుత్వం తూచ్ అనేసింది..

**:- రిస్క్ అలవెన్స్‌ను కట్ చేసిన పోలీసులకు ముఖ్యమంత్రి జగనన్న కోతలు**

**:- సర్కార్‌పై భగ్గుమంటున్న ఖాకీలు**

**:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ**



**ఆదోని రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త**

సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెట్టారు.. ప్రతిపక్షాలపై రాజకీయ వేధింపులకు పాల్పడ్డారు.. ప్రభుత్వాన్ని నిలదీసే ప్రజా సంఘాలపై ఉక్కుపాదం మోపారు.. జీతభత్యాల కోసం నిరసన వ్యక్తం చేసే ఉద్యోగులకు లాఠీదెబ్బల రుచిచూపించారు. ఐపిసి పక్కనబెట్టి..వైసిపి చట్టాన్ని..అమలు చేశారని..చివరికి తమకే వాతలు పెట్టడంతో ముఖ్యమంత్రి నైజం బోధపడి అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారని ఇదీ ఏపి పోలీసులకు ఎదురైన పరిస్థితి అని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ తాము ఎవరి కోసం ఎదుటివారిని వాతలు తేలేలా లాఠీలతో కొట్టామో..ఆ నాయకుడే తమకు వాతలు పెట్టడంతో నొప్పి తెలిసొచ్చి ఆక్రోశిస్తున్నారన్నారు. ప్రజల ధన, మానప్రాణాలతో పాటు ప్రభుత్వ ఆస్తిని కాపాడేందుకు రాత్రిపగలు డ్యూటీ చేసే పోలీసులకు విధుల్లో ఎన్నో రకాల ముప్పులు ఎదురవుతాయన్నారు. రౌడీలు, గూండాలు, దొంగలు, స్మగ్లర్లు, హంతకులు, సంఘ విద్రోహ శక్తులు, మావోయిస్టులు ఇలా ఎంతోమందిని పోలీసులు కట్టడి చేయాల్సి ఉంటుందని అటువంటి రక్షక భటులకు పలు రకాల అలవెన్స్‌లను గత ప్రభుత్వాలు అమలులోకి తీసుకొచ్చాయని కానీ సిఎం జగన్‌రెడ్డి మాత్రం కడుపులపై కొట్టాడని ఆమె ఆరోపించారు. పోలీసుల సొమ్ము ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ ముట్టుకునే సాహసం చేయలేదని జగన్ ప్రభుత్వం మాత్రం పోలీసులు దాచుకున్న సొమ్ము ఖాతా నుంచి బటన్ నొక్కుడుకు మళ్లిందని దీంతో రుణం కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా మంజూరు కావట్లేదని ఆరోపించారు.

## డబ్బాపాలు వద్దు - అమ్మపాలే ముద్దు

**- చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తల్లి సంరక్షణలో ఉండే చిన్నారుల భవిష్యత్తు అంధకారం కాకుండా వారి జీవితంలోవెలుగులు నింపాలంటే డబ్బాపాలు కాకుండా అమ్మపాలతోనే ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని పలువురుపేర్కొన్నారు. బుధవారం మదర్, బర్డ్స్ సొసైటిల సిఇఓలు మేడిద రామారావు, కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో తల్లిపాలవారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యమ్రానికి మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు అబిబుల్లా, డిఆర్వో పుల్లయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.రాగిరి వెంకటరమణ, డిఎస్‌ఓ వెంకటరాముడు, సివిల్ సప్లయి డిఎం రాజు, వరల్డ్ విజన్ ప్రాజెక్టు అఫీసర్ తిరుపతిరావు, ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపిఓ టిఆర్‌ఎం చంద్రకళ, ఎసిడిపిఓ పద్మావతీదేవిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్‌ఆర్‌సంపూర్ణ పోషణ పథకం రాష్ట్రంలో ప్రారంభిస్తున్నామని బాలింతలకు కిట్స్ పంపిణి కార్యక్రమాన్నిచేపట్టారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. 300 మంది గర్భవతులకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్స్‌ను అందజేశారు. వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ 75 మంది పౌష్టికాహారం లోపం కలిగిన వారికి వివిధరకాల పోషకాలు అందించే ఆహారపదార్థాలు అందజేశారు. రాష్ట్రంలో ఆరోగ్య ఫ్యామిలి పథకం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది బాలింతలకు ఈపథకం పట్ల ప్రభుత్వం అందించే ప్రొత్సాహకాలను వివరించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, జస్సీ, రవి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**నంద్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిస్కరించాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. నంద్యాల జిల్లా మెడికల్ కళాశాల జనరల్ అసుపత్రిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోరుతూ కలెక్టరేట్ ఎదురుగా రిలేనిరాహారదీక్షలు జిల్లా అధ్యక్షులు గిరి శివశంకర్‌రెడ్డి ప్రారంభించారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ 2010, 2014 రాష్ట్ర విభజనకు ముందు రెగ్యులర్‌ఎంప్లాయిస్‌కు ఇస్తున్న బెసిక్ పే ఇచ్చేవారన్నారు. ఇప్పుడు కూడ అదేవిధంగా చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఐదుసంవత్సరాలు పైబడి పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలని కోరారు. ఉద్యోగి ఏ కారణం చేతనైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. హెల్త్‌కార్డు సదుపాయం కల్పించాలని ఇతర ఉద్యోగుల మాదిరిగాఅన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మెడికల్ హెల్త్ డిపార్టుమెంటు ఉద్యోగులకు వారి పడే కష్టానికి సంపాదిత సెలవు, హెచ్‌పిఎల్ సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మేవాత్‌ను హిందువుల శ్మశానవాటికగా మారనివ్వము

కర్నూలు విద్య, ఆగస్టు 2, ప్రభాతవార్త: హర్యానాలోని మేవాత్‌లో జరిగిన సంఘటన చాల దురదృష్టకరమని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి డా.సురేంద్రజైన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో సోమవారం భక్తులు మేవాత్‌లోని మహాభారత కాలం నాటి ఐదు దేవాలయాలను సందర్శిస్తు శంకరుని అశిస్సులు పొందుతారని తెలిపారు. మంగళవారం 20 నుండి 25 వేల మంది ఈయాత్రలో పాల్గొన్నారని యాత్ర ప్రారంభమై 15 నిమిషాలు కూడ కాకముందే దుండగులు వారిపై బుల్లెట్లు వర్షం కురిపిస్తు రాళ్లు రువ్వడం, వాహనాలు దహనం చేయడం ప్రారంభించారన్నారు. పరిస్థితి అదుపుతప్పడం గమనించిన భక్తులు వెనక్కి వెళ్లెందుకు ప్రయత్నించగా వెనుకనుండి రాళ్ళవర్షం కురిపిస్తు వారిపై పెట్రోల్ బాంబులు విసిరారు. అతికష్టమీద కొంత మంది భక్తులను రక్షించి నల్హాద్ మహాదేవ్ ఆలయానికి తిరిగి తీసుకురాగలిగామన్నారు. ఈ అల్లర్లును ప్రేరేపించిన వ్యక్తులే ఈఘటనకు బాధ్యులని వారి ప్రోద్బలంతో మెహర్రం, రామ నవమి రోజున దాడులు జరుగుతున్నాయని డా.జైన్ అరోపించారు. హిదూధార్మిక యాత్రపై జరిగిన దాడికి నిరసనగా 2న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధర్నాలు నిర్వహించి జిహాద్ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని తెలిపారు. ప్రతి జిహదిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని అప్పుడే మేవాత్‌లో జరుగుతున్న ఈ హిందూ వ్యతిరేక, దేశ వ్యతిరేక ఉగ్రవాదాన్ని ఆరికట్టవచ్చన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో.. తండ్రి బాటలో తనయుడు..!



**ఆదోని, ఆగస్టు 2, ప్రభాతవార్త**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం 35వ వార్డు అమరావతినగర్‌లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఓ వైపు, మరోవైపు 28వ వార్డు షరాఫ్ బజార్‌లో ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి ప్రారంభించి వైకాపా క్యాడర్‌లో జోష్ నింపుతూ తండ్రి బాటలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి కార్యక్రమం మొదలు పెట్టారు. ఇరువురు ఆయా వార్డులలో సమస్యలు వింటూ గడప గడపకు తిరుగుతూ నవరత్నాల గురించి ప్రజలకు తెలియజేస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని తెలుసుకుంటూ ,ప్రజా సమస్యలు వింటూ అమ్మఒడి, చేయూతపై వచ్చిన ఫిర్యాదులపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అమరావతి సచివాలయ ఆవరణలో ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్న సంక్షేమ పథకాలు దళారి వ్యవస్థ లేకుండ నేరుగా ప్రజలకు అందిస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమం లేదు..స్థలం లేదు..ఒక ఇల్లు కట్టింది లేదు..పథకాలు కూడా ఆ పార్టీ వాళ్లకే అందచేసేవారన్నారు. మన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవినీతిరహిత పాలన అందిస్తూ ప్రతి పేదవాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారికి వారి కుటుంబాలలో ఆనందం చూస్తున్నారన్నారు. అమ్మఒడి, ఆసరా, విద్యాదీవెన, వసతి దీవెన, డ్వాక్రా మహిళలు, రైతులు, రజకులు, నాయీబ్రాహ్మణులు ఇలా అన్ని వర్గాలకు అండగా నిలబడి కేవలం నాలుగేళ్లలోనే ఇన్ని పథకాలు అందించారన్నారు. మరి 14ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు ఇన్ని పథకాలు ప్రజలకు ఎందుకు అందించలేకపోయారన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాలో డైలాగులు రాజకీయాల్లో వాడుతూ రాజకీయంలో మాట్లాడేవి సినిమాల్లో మాట్లాడుతూ పబ్బంగడుపుతున్నాడని ఎమ్మెల్యే సాయి విమర్శించారు. ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో వచ్చేది మనమేనని రెట్టింపు సంక్షేమ పథకాలు 2024లో అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా మధుసూదన్, మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి, ఎంఈ నాగభూషణ్‌రెడ్డి, ఐసిడిఎస్ అధికారులు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ తిమ్మప్ప, వార్డు కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు దేవా, మురళీరెడ్డి, ఎర్రిస్వామి, సన్ని, ఆయా శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంఘం భవన నిర్మాణాలకు ఎమ్మెల్యేకు పిలుపు లేదు ..!

**- మళ్లీ తెరపైకి వచ్చిన వర్గపోరు**

**కోడుమూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో నూతనంగా అప్కాబ్ గ్రాంట్ నుంచి మొదటి విడతగా మంజూరైన రూ.37 లక్షల నిధులతో నిర్మిస్తున్న పరపతి సహకారం సంఘం భవన సముదాయాల నిర్మాణాలకు బుధవారం ఎంతో ఆర్భాటంగా పరపతి సంఘం పాలక వర్గం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్‌కు పిలుపు లేక పోవడం గమనార్హం. ఈ కార్యక్రమంపై పాలక వర్గం ఎమ్మెల్యేకు ఆహ్వానం ఇవ్వక పోయినా ఇక్కడకు వచ్చిన జిల్లా స్థాయి సహకార సంఘాల ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు గానీ స్థానిక ఎమ్మెల్యేను పిలవాలనే ప్రొటాకాల్ పాటించలేక పోవడం శోచనీయం. ప్రభుత్వ పరంగా చేపట్టే పథకాలకు, అభివృద్ధి పనులకు తప్పని సరిగా ఆ కార్యక్రమాలను నిర్వహించే ముందు ఆయా శాఖల అధికారులు తప్పని సరిగా ఎమ్మెల్యేను గౌరవ ప్రదంగా పిలవాల్సి ఉంది. కాగా ఇదే రోజున స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రభుత్వ కార్యాక్రమానికి స్థానిక ఎమ్మెల్యే హజరై ప్రభుత్వ పథకాన్ని ప్రారంభించారు. ఒకే రోజున కోడుమూరు పట్టణంలో రెండు ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినా వీటిలో ఒక దానికి మాత్రమే ఎమ్మెల్యేకి పిలుపు రాగా మరో ప్రభుత్వ కార్యక్రమానికి పిలుపు లేక పోవడం కొసమెరుపు. ప్రొటాకాల్ సాంప్రదాయాన్ని ఇక్కడి అధికారులు పాటించక పోవడంతో ఇక్కడకు వచ్చిన ఆయా గ్రామాల రైతులకు చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైన నేడు ఇక్కడ జరిగిన పరపతి సంఘం భవన నిర్మాణాల కార్యక్రమంలో మరో మారు వర్గపోరు తెరపైకి వచ్చిందని తెలుస్తోంది.

## పింఛన్ అందించి పుణ్యం కట్టుకోండి సారూ..

**- పింఛన్ అందడం లేదని వాపోతున్న వృద్ధురాలు**

**- కార్యాలయం వద్దనే అధికారుల కోసం పడిగాపులు**



**కౌతాళం, ఆగస్టు02, ప్రభాతవార్త ;** తనకు పింఛన్ అందించి పుణ్యం కట్టుకోండి సారూ అంటూ వృద్ధురాలు రారావి ఎల్లమ్మ వాపోయింది. వివరాల్లోకి వెళితే..... మండలంలోని బంటుకుంట గ్రామంలో రారావి ఎల్లమ్మకు గత నాలుగు నెలల నుంచి పింఛన్ రావడం లేదు. జూలై నెలలో పింఛన్ వచ్చిందని, ఈనెలలో పింఛన్ చేతి వేలిముద్ర పడకపోవడంతో వలంటీర్ హుసేని పంచాయతీ కార్యదర్శిని కలవాలని చెప్పాడన్నారు. బుధవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల కోసం పడిగాపులు కాస్తూ అక్కడే వేచి ఉంది. అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఆమె వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ వలంటరీ ద్వారా అందిస్తోందని, తనకు మాత్రం సరిగా అందడం లేదని వాపోయింది. వలంటీర్లు పింఛన్లను అందించడంలో అలసత్వం వహిస్తున్నారని, గతంలో కూడా బంటుకుంట గ్రామం నుంచి వలంటీర్ల పనితీరుపై పలు విమర్శలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి తనకు పింఛన్ అందేలా చూడాలని ఆమె పత్రికాముఖంగా అధికారులను వేడుకుంటోంది.

## మంత్రిని కలిసిన నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షులు

**గడివేముల, ఆగస్టు02, ప్రభాతవార్త ;** విజయవాడలో మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ని బుధవారం గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా రైతువిభాగం అధ్యక్షులు శిరుపా శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎంఈఓను సస్పెండ్ చేయాలి

ఆదోనిటౌన్, ఆగస్టు02, ప్రభాతవార్త ; ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లకు ఒత్తాసు పలుకుతున్న ఎంఈఓని సస్పెండ్ చేయాలని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్‌పీఎస్‌ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, జిల్లా కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్‌పీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా పుస్తకాలను అమ్ముతున్నారని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు రూ.20 వేల నుంచి రూ.90 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లు పట్టణంలోని అక్షరశ్రీ, నేషనల్ స్కూల్, నారాయణ, చైతన్య, శారదనికేతన్, భాష్యం, అమరావతి స్కూళ్లలో జరుగుతున్న ఫీజుల దోపిడీకి ఒత్తాసు పలికి ఏ ఒక్కరోజు కూడా ఎంఈఓ సందర్శించకుండా, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎంఈఓ నిద్రమబ్బు వీడి ఫీజుల దోపిడీని అరికట్టాలన్నరు. లేనిపక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామానాయుడు, అర్జున్, వీరేష్, శివ, రవి, తిమ్మప్ప, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్-2024

**: ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించండి - జేసీ.నారపురెడ్డి మౌర్య**

కర్నూలు, ఆగస్టు 02, ప్రభాతవార్త : స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై ఇంటింటి ఓటర్ల పరిశీలన పకడ్బందీగా జరుగుతోందని, ఓటర్ల జాబితాలో ఉన్న జంక్ క్యారెక్టర్స్, ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు, 99 సంవత్సరాల కంటే ఎక్కువ ఉన్న వారిని పరిశీలించి ఫిజికల్ గా లేకపోతే తొలగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇల్లు లేని వాళ్లు, ట్రాన్స్జెండర్స్‌ను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధిలకు సమస్యల పరిష్కారం నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని డిఆర్‌ఓ, ఎన్నికల సూపరింటెండెంట్‌ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఓటర్ల ఇంటింటి సర్వేపై ప్రచారం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ఓటర్ల ఇంటింటి సర్వే ఇప్పటి వరకు కొంత శాతం మాత్రమే జరిగిందని ఇంటింటి సర్వేను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వెల్దుర్తి, తుగ్గలి మండలంలో డెత్ కేసులు ఓటర్ల జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఇతర పార్టీ ఏజెంట్లు వివరాలు కూడా అందజేయాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఓ నాగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, బిఎస్పి పార్టీ ప్రతినిధి వి.రాజేష్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ ఎల్వి.ప్రసాద్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపురంలో కుక్కలదాడిలో 10పొట్టేళ్లు మృతి

- 10పొట్టేళ్లు మృతిచెందంతో 130000లునష్టం
- జీవనాధారం కొల్పోయిన పొట్టేళ్లయజమాని
-కుక్కలతో బెంబేలెత్తున్న గొర్రెలకాపరులు
- కుక్కల స్వేర్యవిహారం

**పగిడ్యాల,ఆగస్టు 2,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో కుక్కల దాడిలో బుధవారం తెల్లవారుజామున 10పొట్టేళ్లు మృతి చెందాయి. దీంతో సేక్ ఉశేనాలం కు చెందిన 10 పొట్టేళ్లుఒకేసారి కుక్కల దాడీలో మృతి చెందడంతో జీవనాధారం కొల్పోయాననీ అవేధన వ్యక్తం చేస్తున్నారు. పొట్టేళ్లను మేపుకునివచ్చి గుడిసెలో కట్టేసివుండగా కుక్కలదాడీ చేసి చంపివేశాయనీ కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నపొట్టేళ్లలనుతీసుకునివచ్చి వాటిని పెంచిపెద్దచేసి అమ్మివచ్చిన సొమ్ముతో కుటుంభాన్ని పోషిస్తున్నాననీ దాదాపు రూ.130000లు విలువచేసే పొట్టేళ్లు అమ్మేనేపథ్యంలో కుక్కల దాడీలో మృతి చెందడంతో తమ కుటుంబం వీధినపడే పరిస్థితి నెలకొందనీ సేక్ ఉశేనాలం విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలోకూడాను లక్ష్రామిడుకు చెందిన 15గొర్రెలు కుక్కలదాడీలో మృతి చెందడం జరిగిందనీ,స్థానికులు తెలిపారు. గ్రా మంలో కూడానుకుక్కలు స్వేర్యవిహారం చేస్తూ చాలా మంది కుక్కకాటుకు గురికావడం జరిగిందనీ తెలిపారు. కుక్కల భారినుంచి పొట్టేళ్లను,గొర్రెలను,పశువులను ముఖ్యంగా ప్రజలను కాపాడాలనీ స్పందన కార్యక్రమంలో కూడాను వినతిపత్రం సమర్పించామనీ అయితే ఇంతవరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదనీ మాజీ గ్రామ ఉప సర్పంచ్ కుమ్మరి గోవిందు, టిడీపి నంద్యాల పార్లమెంటు యువజన నాయకులు మద్దిలేటిగౌడు, మైనార్టీ నాయకులు సిఎం సమీన్ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కుక్కల బారినుండి ప్రజలను, పశువులను కాపాడాలనీ వారు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఏఎస్ఐకు తీవ్ర గాయాలు



**మిడుతూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త ;** మిడుతూరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సుబ్బయ్యకు అలగనూరు గ్రామ సమీపంలోని జెడ్పీ పాతవాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల య్యాయి. ఏఎస్ఐ ఫిర్యాదుదారుడిని తన ద్విచక్ర వాహనంపై కూర్చోబెట్టుకొని విచారణకు వెళ్తుండగా, అలగనూరు గ్రామానికి చెందిన మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఫిర్యాదుదారునికి కూడా స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. బాధితులకు మిడుతూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో కర్నూలుకు తరలించారు.

# శిల్పా కుటుంబాన్ని ఢీకొట్టెది భూమా కుటుంబమే

-టిడిపి యువ నాయకుడు భూమా విఖ్యాత్



**నంద్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి టిడిపిజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనార్థం వచ్చి ప్రాజెక్టులపై ఇచ్చిన విశ్లేషణ ఎంతో అద్భుతంగా ఉందని నేటి యువతరానికి ఆ విశ్లేషన ఎంతో అవసరమని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ నాయకులు మన పిల్లలను మన పిల్లలు అని పిలుచుకుంటే బాగుంటుందని చేసిన కామెంట్‌కు సవాల్‌చేస్తు ఏవరు అభివృద్ధి చేశారో తెలపాలన్నారు. నంద్యాల ఎమ్మెల్యే బరిలో నేను నిలబడతానని అదిష్టానం మాకు అనుకూలంగానే ఉందంటూ తెలిపారు. నంద్యాల ఎమ్మెల్యేగా ఉంటూ అకస్మాత్తుగా మరణించిన మా తండ్రిగారైన దివంగతనేత భూమా నాగిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలకుఅండగా ఈప్రాంతంలోనే ఉంటానని తెలిపారు. అరునెలల్లో నంద్యాలకు వచ్చి శిల్పాకోటను బద్దలు కొట్టి కార్యకర్తల అభీష్టం మేరకు ఎమ్మెల్యేగా గెలిచిన భూమా నాగిరెడ్డి ఎన్నిఅభివృద్ధి కార్యక్రమాలుచేశారో ప్రజలందరికి తెలుసన్నారు. ప్రతికార్యకర్తను, క్యాడర్‌ను కాపాడుకునే బాధ్యత నాకు ఉందని పదవులు ఇచ్చినా, ఇవ్వకపోయినా కార్యకర్తల కోసం, పార్టీ పటిష్టత కోసం ఎంతదూరమైన పోతామన్నారు. శిల్పాకుటుంబాన్ని ఓడించడమే మాధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మాచిన్నక్క భూమా మౌనికరెడ్డి, మంచు మనోజ్‌లు చంద్రబాబును కలువడంలో తప్పేముందని మా కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నారని పేర్కొన్నారు. వైసీపీ పార్టీలో టిక్కెట్ల కోసం పలువురు పోటీలో ఉన్నారంటూ పేర్కొన్నారు. సండే ఎమ్మెల్యే అయినా లేక కుటుంబంలో మరోకరా లేక శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చ క్రపాణిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహకసభ్యుడు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్ఎల్సీ ఇసాక్‌బాష, విద్యాసంస్థల అధినేత శాంతిరాముడు కూడ వైసీపీ టిక్కెటు కోసం పోటిపడుతున్నారని పేర్కొన్నారు. టిడిపి హయాంలో రాయలసీమ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టులకు 12,441 కోట్ల రూపాయలను ఖర్చుచేసిన ఘనత టిడిపిపార్టీదే అని వైసీపీ ఈ నాలుగు సంవత్సరాల్లో కేవలం 2 వేలకోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. సమావేశంలో మాజీ వీఆర్వో మోహనరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శివశంకర్‌యాదవ్, కృపాకర్, అజ్మీర్, సాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..

- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు/హోళగుంద, ఆగస్టు 2,ప్రభాతవార్త :** ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గంలో హోళగుంద మండల పరిధిలోని నెరణికి గ్రామంలో గ్రామ సర్పంచ్ వన్నమ్మ అధ్యక్షతన జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మంత్రికి తప్పెట్లు,పూలమాల,శాలువా కప్పి,బాణ సంచా పేలుస్తూ అధికారులు,నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామసచివాల యాన్ని పర్యవేక్షించి గ్రామంలో సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరాతీశారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి గత నాలుగేళ్లలో ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తమకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రి నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల్లో నీటి పైప్‌లైన్,డ్రైనేజీ,మరుగుదొడ్లకు రూ.20లక్షలతో ప్రణాళికలు సిద్దం చేసి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.15కోట్ల75లక్షలు లబ్ది చేకూరిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఉన్న గ్రామాల్లోనే ప్రజలకు సేవలందించాలన్న ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం వైకాపా యువ నాయకులు మంత్రి జయరాం,మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వా మిలను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెరణికి సర్పంచ్ పార్వతి భాయ్,ఎంపిటిసి సంధ్యాభాయ్,ఎంపిపి తనయుడు ఈసా,జడ్‌పిటిసి బావ శేషప్ప ,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, నాయకులు వీరనాగప్ప, సోమప్ప,రామునా యక్,లక్ష్మన్న, రామయ్య, మంజు, సోమన్న,తిమ్మన్న,రవి స్వామి,బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున, వైస్ ఎంపిపి తనయుడు గజ్జహళ్లి కెంచప్ప,ఎల్లార్తి యువ నాయకుడు దర్గప్ప,ఎస్‌కె గిరి,మరిమల్ల,వాలంటరీలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరసైనికుని పాడెమోసిన ఎమ్మెల్యే ఆర్థర్



**పాములపాడురూరల్, ఆగస్టు 2,ప్రభాతవార్త:** దేశం కోసం ఉగ్రవాదుల పోరాటం చేస్తూ వీరమరణం పొందిన సిరిగిరి సురేంద్ర అంత్యక్రియలలో నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పాల్గొని అంతిమ యాత్రలో పాడెమోసి తన దేశ భక్తిని చాటుకున్నారు. గత నెల 31వ తేదీన సిరిగిరి సురేంద్ర(6గార్డ్స్ రెజిమెంట్) 46వ రాష్ట్రీయ రైఫిల్(బారాముల్లా సెక్టర్‌లో) విధులు నిర్వహిస్తూ ఉగ్రవాదుల మధ్య జరిగిన దాడిలో ఆయన మృతి చెందారు. ఈ నెల 1న ఆయన మృతదేహాన్ని తన సొంత గ్రామమైన నంద్యాల జిల్లా పాములపాడు మండలం మద్దూరు మజరా గ్రామం కృష్ణానగర్‌కు తీసుకొచ్చారు. బుధవారం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ వీరజవాన్ పార్థీవదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలలో గ్రామస్తులు ఓ సైనికుడా నిను మరువలేమని, నినాదాలతో కన్నీరు కారుస్తూ సిరిగిరి సురేంద్ర అమరహే అంటు నినాదాలు చేశారు. ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు జరిగాయి. జిల్లాలోని నలుమూల నందు ఉన్న వీరజవాన్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కన్నీటితో వీరజవాన్‌కు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ సెల్ డియస్పీ రామాంజినాయక్, సి.ఐ.నాగభూషణం , తహాసిల్దార్ రత్నరాధిక, యం.డి.ఓ.గోపికృష్ణ, వెలుగోడు, పాములపాడు ఎస్సైలు ఆశోక్, జగన్‌మోహన్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్నాలు, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, వైకాపా మండల నాయకులు ముడియాల వెంకటరమణారెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరమణ, వేంకటేశ్వర్‌రెడ్డి, పీరయ్య, గౌస్, ముర్తుజావలి, గంటా మధు, మాలిక్, జబ్బార్, రాజన్న, శిలింగ, రాములమ్మ, సాయిక్రిష్ణ, వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ది..

- పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, ఆగస్టు 2,ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, ఉప్పర్ల పల్లి సింగిల్‌విండో అధ్యక్షులు విజయమ్మ,యువకులు మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి తో పాటు ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్దిని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ బుక్‌లెట్‌ను అందిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల వెంట తిరగాల్సి వచ్చేదన్నారు. తమ ప్రభుత్వంలో ఎవరి సిఫారసు లేకుండానే సచివాలయ, వాలంటరీల వ్యవస్థ ద్వారా కుల,మత,రాజకీయాల కు అతీతంగా సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఎన్నుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజు,మాజీ సర్పంచ్‌లు దేవరాజు,పురుషోత్తం,మండల కన్వీనర్ సత్యప్ప, మైనార్టీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్,కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా,మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,మారెళ్ల సింగిల్‌విండో అధ్యక్షులు అట్ల గోపాల్‌రెడ్డి,ఎర్రగుడి రామచంద్రరెడ్డి,జగన్నాథ్‌రెడ్డి,రామకొండ సుధాకర్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణం రెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,శభాష్‌పురం రాఘవరెడ్డి,జొన్నగిరి గుంత రఘు, లలితా రామచంద్ర,జొన్నగిరి సోమశేఖర్‌రెడ్డి,మామిళ్లకుంట హనుమంతరెడ్డి, రాంపురం గోవిందు,గంగాధర్,ఓబులేష్,దివాకర్,సుధాకర్, సుభాన్,రంజాన్‌తో పాటు మరింతమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్.సంపూర్ణ పోషణ కిట్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు, ఆగష్టు 2,ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోంరేషన్ కిట్లను నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ పంపిణి చేశారు. బుధవారం స్తానిక ఐసిడియస్ కార్యాలయంలో సిడిపిఓ కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన టేక్ హోం రేషన్ పథకాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా మీకు అందిస్తుందని, గర్భిణీలు, బాలింతలు, పోషకాహార లోపంతో కలిగే రక్తహీనత, ఎదుగుదల లోపం, మాతా శిశుమరణాలు వంటి అనారోగ్య సమస్యలను అధికమించేందుకు వై.ఎస్.ఆర్.సంపూర్ణ కిట్లు ఎంతో ఉపయోగపడుతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతినెల రేషన్ మూడు కేజీలు, కందిపప్పు కేజీ, ఆయిల్ 500ఎంఎల్, రాగిపిండి రెండు కేజీలు, అటుకులు ఒక్క కేజీ, బెల్లం 250గ్రాములు, కర్జూరాలు 250గ్రాములు, చిక్కీలు 250గ్రాములు, కోడిగ్రుడ్లు మొదటి విడత13,రెండవ విడత12, పాలు మొదటి విడత రెండున్నర లీటర్లు, రెండవ విడత రెండున్నర లీటర్లు, అంగన్వాడీ ద్వారా ఇవ్వబడుతాయని వీటిని సక్రమంగా వాడి ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం గర్భిణీలకు అధికారులు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. శోభారాణి, ఎసిడిపిఒ మంగవల్లి, సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, అనురాధ, వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్ ధర్మారెడ్డి, వైకాపా నాయకులు సుకూర్‌మియ్య, డా.వనజ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం జలశయం కన్నతల్లి లాంటింది: గంగుల ప్రతాప్‌రెడ్డి



**శ్రీశైలంప్రాజేక్టు, ఆగస్టు, 02, ప్రభాతవార్త :** శ్రీశైలం జలాశయం ఏపికి 13 పాత జిల్లాలతో కూడిన 6 జిల్లాలకు నీరు ఇచ్చే ఎకైక ప్రాజేక్టు గ్రెటర్ రాయలసీమ ఒక్కటే శ్రీశైలం డ్యాం కన్నతల్లిలాంటిందని నంద్యాల మాజి ఏంపి గంగుల ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుదువారం నాడు ఆయన శ్రీశైల భ్రమరాంబా,మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న అనంతరం శ్రీశైలం డ్యాంను సందర్శించారు. ఈక్రమంలో ముందుగా ఆయన జలశయం స్థితిగతులను డ్యాం సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. తదుపరి ఆయన జలశయం వద్ద విలేఖర్లతో మాట్లడారు. ఆ శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకోని జలశయాలు అన్ని నిండి సస్యశామలంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని చెప్పారు. 6 జిల్లాల రైతాంగం ఇప్పటికే వర్షాబావం రాక నిదానం కావడంతో ఆందోళన చెందడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో శ్రీశైలం జలాశయం నిండడం మనకు అశాజనకం అని అన్నారు. ఈ డ్యాం నిండితే మన అందరి అశలు చిగురిస్తాయని పేర్కన్నారు. ఉన్నటు వంటి తెలుగు ఉభయ రాష్ట్రాలు నీటిని వృధా చేయ కుండా కేవలం త్రాగునీటికి, సాగునీటికి మాత్రమే వాడలని చెప్పారు. 1983 వ సంవత్సరంలో హైడల్ పవర్ జనరషేన్ ప్రాజెక్టు నుండి ఇరిగేషన్ ప్రాజెక్టుగా కూడా వాడలని అప్పుడు అసెంబ్లిలో తాము ఉండి పోరాటం చేసి ఆరోజు ఉన్నా ప్రభుత్వాలను కదిలించడంతో ఆనాడు ప్రభుత్వాలు కదలివచ్చి ఇరిగేషన్ ప్రాజెక్టుగా కూడా మార్చకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా రాబోయే రోజుల్లో నీటి కొరత అనేది వచ్చే ప్రమాదం ఉంది కనుక కావున నీటిని కాపాడుకోవాలని అన్నారు. ఈ రోజు ఉన్నా ప్రభుత్వాలు కూడా బాధ్యతగా గమనించుకోవాలని రాబోయే తరాలకు మనం నీటిని అందించాలంటే నీటిని వదిలినప్పుడు పవర్ జనరేషన్ చేసుకోవాలి కాని, అదే పనిగా పవర్‌జనరేషన్ కోసం నీటిని వాడకూడదని చెప్పారు. ఈ విషయంపై బారతదేశ ప్రదాని మోడికి కూడా లేఖ వ్రాయడం జరిగిందని నేషనల్ పాలసీగా తీసుకోవాలని తెలియపరచడం జరిగిందని వ్యాక్యనించారు. శ్రీశైలం జలశయంకు 60 సంవత్సరాలు నిడడం ఎంతో సంతోషకరం అన్నారు. కాబట్టి ఈ డ్యాంను ప్రభుత్వాలు కాపాడుకోవాలని చెప్పారు. ఈ డ్యాంకు నీటి బరువు, బారం తగ్గించాలంటే సిద్దేశ్వరం దగ్గర ఒక అనకట్ట కడితే ఆనకట్ట ద్వారా ఒక ఒత్తిడి తగ్గించడం జరుగుతుందని డైరక్టగా ఎక్కువ వచ్చే ఫ్లో డ్యాం మీద పడదని ఒక ఫ్రైజర్ పాయింటుగా ఉంటుందని చెప్పారు. ఇవ్వన్ని ప్రజలకు సంబందించిన విషాయాల కాబట్టి ఆదికార, ప్రతిపక్ష నాయకులు కూడా కలసి ఆలోచించాలని అన్నారు. ఇది రెండున్నర కోట్ల ప్రజలకు సంబందించిన విషయం కాబటి మాట్లడటం జరుగుతుందని తెలిపారు. ఇది ఎవరు వినియేగించుకున్న మంచి జరుగుతుందని పేర్కన్నారు. ఈ ఆరు జిల్లాలకు సంబందించిన విషయం నేను అడుగుతున్నా 350 టియంసిలు నీరు ఇవ్వాలని కచితంగా నేను ప్రభుత్వాన్ని డిమాండు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగుల భరత్‌రెడ్డి, సికిందర్‌బాషా తదితరులు పాల్గోన్నారు.

# అంగన్‌వాడీల రూపురేఖలను మార్చింది.. జగనన్నే



**కోడుమూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అంగన్‌వాడీల సెంటర్ల రూపురేఖలను మార్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషణతో కూడిన పౌష్టిక ఆహారానికి సంబంధించిన కిట్లను ఎమ్మెల్యే బాలింతలకు, గర్భవతులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అంగన్‌వాడీల సంక్షేమాన్ని తూతూ మంత్రంగా కొనసాగించారని విమర్శించారు. అయితే నేడు జగనన్న మహిళల సంక్షేమమే తన ధ్యేయంగా బావించి అంగన్‌వాడీల సంక్షేమం కోసం ప్రతి ఏటా కోట్లాదిరూపాలను వ్యయం చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీల లో చదువుకునే చిన్నారులకు కూడా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అలాగే గర్భవతుల కు, బాలింతలకు ప్రతి నెల పౌష్టికాహారాన్ని నిరవధికంగా అందిస్తున్నామన్నా రు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలో ఉన్న 27 మంది గర్భవతులు,14 మంది బాలింతలకు ఎమ్మెల్యే పౌష్టికాహార కిట్లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్,అంగన్ వాడీ సిడిపివో వరలక్ష్మీ,సూపర్‌వైజర్లు రాజమ్మ,జరినా, మాధవీలత, కర్నూలు మార్కెట్ యార్డు వైఎస్ చైర్మన్ భీమేశ్వరరెడ్డి,వైకాపా నాయకులు లాయర్ ప్రభాకర్,అద్దు గుల రాజశేఖరరెడ్డి,ప్యాలకుర్తి విజయయాదవ్,ప్రతాప్‌రెడ్డి,దయాకర్,వెంకటేశ్వర్లు,కౌలుట్ల, అంగన్‌వాడీ టీచర్లు సూలమ్మ,విజయభారతి,ఉమాదేవి,అరుణాదేవి,భ్రమరాంభ, ఆదిలక్ష్మీ,హైమావతి,రజియా,భాగ్యమ్మ పాల్గొన్నారు.

# ఎంఎల్ఏను కలిసిన సొసైటీ చైర్మెన్



**మంత్రాలయం, ఆగుస్టు 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న సొసైటీ నూతన చైర్మెన్‌గా ఎన్నికైన కల్లుదేవకుంట రఘునాథ్‌రెడ్డి బుధవారం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్ఏ స్వగ్రామమైన రాంపురంలోని నివాసంలో కలిసి, ఎంఎల్ఏకు పుష్పగుచ్చం అందించారు. తనమీద ఎంతో నమ్మకంతో సొసైటీ చైర్మెన్‌గా అవకాశం కల్పించినందుకు ఎంఎల్ఏకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఎల్ఏ నమ్మకాన్ని వమ్ముచేయకుండా తన పదవికి న్యాయం చేస్తానని రఘునాథ్‌రెడ్డి అన్నారు.

# నకీలి సర్వేయర్‌పై కేసు నమోదు

**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 02 ప్రభాతవార్త:** అనుకున్నది ఒక్కటి..అయినది ఒక్కటి బోల్తా కొట్టిందిలే బుల్..బుల్ పిట్టా అన్నట్లు మేము సర్వేయర్ల మంటూ రైతుల నుండి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైన సంఘటన మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అబ్దుల్ లతీఫ్‌కు దేవనకొండలో2.47 ఎకరాల భూమి ఉంది. దీనిపై పాసు పుస్తకాలు తీసుకోవాలని ఆదే మం డలం పొట్లపాడుకు చెందిన తలారి గజేంద్రను సంప్రదించాడు. పొలం పాసు పుస్తకాలు ఇప్పించాలంటే పొలం సర్వే చే యాలని చెప్పడంతో అందుకు అబ్దుల్ లతీఫ్ అంగీకరించాడు. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి అనే నకిలీ సర్వేయర్ ను తలారి గజేంద్ర పరిచయం చేసి పొలాన్ని సర్వే చేశారు. సర్వే చేసినందుకు అబ్దుల్ లతీఫ్ వద్ద నుంచి ఇరువురు కలసి రెండు విడుతలుగా వేల రూపాయలు లంచం తీసుకున్నారు. సర్వే చేసి పాసు పుస్త కాలు రాకపోవడంతో అబ్దుల్ లతీఫ్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి చివరికి సర్వే చేసిన వ్యక్తులు నకిలీ సర్వేయర్‌లుగా తేలింది. దీంతో బాధితుడు పట్టణ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పట్టణ పోలీసులు ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నూతన పరపతి సంఘం భవన నిర్మాణ సముదాయానికి భూమి పూజ

- హజరైన జిల్లా కెడిసిసి చైర్మన్ ఎస్.వి విజయ మనోహరమ్మ
- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి



**కోడుమూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** కోడుమూరులో రూ.37లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన కేంద్ర పరపతి సంఘం భవన సముదాయాల నిర్మాణాలకు బుధవారం జిల్లా కెడిసిసి చైర్మన్ ఎస్.వి విజయ మనోహరమ్మ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కెడిసిసి డిజిఎం సునీల్ కుమార్, అప్కాబ్ ఎజిఎం వహీదాసుల్తానలు హాజరయ్యారు. ఈ సమావేశంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి,సొసైటీ అధ్యక్షుడు డీలర్ క్రిష్ణారెడ్డి,కెడిసిసి బ్యాంకు మేనేజర్ రమణ,సెక్రటరీ ఉదయ్‌కుమార్,సూపర్‌వైజర్ విష్ణువర్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**కోడుమూరులో ఘనంగా స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు :** కోడుమూరులో చేపట్టిన సొసైటీ కార్యాలయం భవన నిర్మాణాలకు భూమి పూజ చేసేందుకు వచ్చిన జిల్లా కెడిసిసి చైర్మన్ ఎస్.వి విజయ మనోహరమ్మకు వైసీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.

# వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీ



**పత్తికొండ, ఆగస్టు2, ప్రభాతవార్త:** పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని గర్భవతులకు,బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం ఎంతో అవసరమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న సంపూర్ణ పోషకాహార కిట్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషకాహారంను తప్పకుండా తీసుకోవాలని దీని వల్ల పిల్లలకు మంచి ఆరోగ్యం ఇవ్వచ్చని ఆమె తెలిపారు. బాలింతలు,గర్భవతులకు ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషకాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఈ పోషకాహార కిట్లను నేటి నుండి అర్హులైన వారికి అందజేస్తారన్నారు. ప్రభుత్వం పిల్లలు ఆరోగ్యంగా ఉండడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, సర్పంచ్ కొమ్ము దీపిక,ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సావిత్రి,సూపర్‌వైజర్ విజయలక్ష్మి,సుమిత్ర,సౌభాగ్య,తహసీల్దార్ విష్ణుప్రసాద్,వైసీపీ నాయకులు శ్రీరంగడు,కారం నాగరాజు,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలే విజయానికి పునాదులు - మేయర్, ఎమ్మెల్యే కాటసాని



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 2, ప్రభాతవార్త:** వైయస్ జగన్ ప్రభుత్వం అమలుచేస్తున్న నవరత్నాలే వైసీపీ విజయానికి పునాదులు అని వైసీపీ జిల్లా అధ్యక్షులు మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం 19వ వార్డు 47వ సచివాలయం నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, రాంనగర్ కాలనీల్లో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు తాను పుట్టిన రాయలసీమకు 14 ఏళ్ళ పాలనలో చెప్పుకోదగ్గ ఒక్కపనిచేయలేదన్నారు. 2014లో రాయలసీమ ప్రాంతంలో సీట్లు రాలేదనే ఏకైక దురుద్దేశ్యంతో సీమపై నిర్లక్ష్యం ప్రదర్శించారని మండిపడ్డారు. ఏ ముఖం పెట్టుకొని సీమ వచ్చారో చెప్పాలని డిమాండ్‌చేశారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమపై చంద్రబాబు చిన్నచూపు చూసినందుకే గత ఎన్నికల్లో టిడిపికి ముచ్చటగా మూడు సీట్లతో ప్రజలు సరిపెట్టారని పేర్కొన్నారు. నాడు రాయలసీమకు కరువుకు కేరాఫ్‌గా రాయలసీమను మార్చగా నేడు వైయస్ జగన్ సర్కార్ సీమను సస్యశ్యామలంగా చేసిందన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టరు ఎన్ గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, వైసీపీ మహిళా విభాగం జోనల్ ఇంచార్జీ గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్లు నాగల క్ష్మీరెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, సదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సానా శ్రీనివాసులు, బాబుల్‌రెడ్డి, అనిల్‌కుమార్, డిఈఈ రవిప్రకాష్‌నాయుడు,శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్ రాజు, రఫీ, నరసింహులు, బాలచంద్రారెడ్డి, రాజేష్, రమణ వాలంటీర్ల పాల్గన్నారు.

# మృత్యుకుహరం ఆ నీటికుంట..

-బడికి వెళ్లి నీటికుంటలో పడి మృతి చెందిన విద్యార్థి..
-విద్యార్థులపై టీచర్ల పర్యవేక్షణ కరువు..



**కందుకూరు(కోసిగి), ఆగస్టు 2, ప్రభాతవార్త :** టా..టా.. అంటూ బడికి వెళ్లిన ఆ విద్యార్థి తిరిగి ఇంటికి చేరుకోలేదు. నీటికుంట ఆ విద్యార్థికి మృత్యుకుహరంగా మారింది.. అన్నతో పాటు బడికి వెళ్లిన వరప్రసాద్(8) అనే బాలుడిని నీటికుంట మింగింది.. పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకపోవడంతో బడి వెనకకు వెళ్లిన విద్యార్థి నీటికుంటలో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో చోటు చేసుకుంది..గ్రామానికి చెందిన అయ్యప్ప, సుశీలమ్మలు ప్రతి సంవత్సరం పొట్ట చేత పట్టుకుని ఉపాధి కోసం వలస వెళ్లేవారు.. ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉండడంతో స్వగ్రామంలోనే పెద్ద కుమారుడిని బడికి పంపించి ఇంటివద్దనే వదిలి వెళ్లేవారు..అయితే రెండో కుమారుడు వరప్రసాద్ అయ్యప్ప అత్తగారి ఊరైన దొడ్డిబెళగల్‌లో ఉంచి వెళ్లేవారు.. కాగా అక్కడి నుండి టీసీ తీసుకొచ్చి తన కందుకూరు గ్రామంలో చేర్పించాలని రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చారు.. ఇందులో భాగంగా తన అన్నతో పాటు ఈ వరప్రసాద్ కూడా బడికి వెళ్లాడు.. మధ్యాహ్నం తరువాత తనకు బహిర్భూమికి వెళ్లాలని చెప్పి బడి వెనుకకు వెళ్లాడు.. అక్కడ పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో పాటు ఇటీవల కురిసిన వర్షానికి ఆ కుంటలలో భారీగా నీరు వచ్చి చేరింది.. పక్కన ఉన్న బాలుడు వరప్రసాద్ నీటి కోసం కుంట వద్దకు వెళ్లగా అకస్మీకంగా కాలు జారీ కుంటలో పడిపోయాడు..దీనిని ఎవరు గమనించకపోవడంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు..అత్తగారింట్లో ఉంటే బతికేవాడని తల్లిదండ్రులు బోరున విలపించారు..అయితే పాఠశాల పక్కనే పెద్దపెద్ద గుంతలు ఉండడంతోనే ఇలా జరిగిందని గ్రామస్థులు తెలుపుతున్నారు.. విద్యార్థులపై ఉపాధ్యాయుల పర్యవేక్షణ కొరవడిందని, పాఠశాల పక్కనే గుంతలు ఉన్నప్పటికి జాగ్రత్తలు తీసుకోకపోవడం విచారకరం.. ఇప్పటికైన పాఠశాల పక్కన ఉన్న పెద్ద పెద్ద గుంతలను పూడ్చివేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు..